మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మహేందర్‌జీ

పోషకాహార లోపం లేకుండా చూడాలి

■ అదనపు కలెక్టర్ మహేందర్‌జీ ■ ముగిసిన పోషణ్ పక్వాడా ఉత్సవాలు

ములుగు రూరల్, మార్చి 23 : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని అందించి పోషకాహార లోపం లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ మహేందర్‌జీ అన్నారు. శనివారం ములుగులో నిర్వహించిన పోషణ్ పక్వాడా ముగింపు ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 9 నుంచి పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. చిరుధాన్యాలు, గుడ్లు, ఆకు కూరల వల్ల కలిగే ప్రయోజనాలను అంగన్‌వాడీ కేంద్రం సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలతాలెనినా మాట్లాడుతూ జిల్లాలోని 640 అంగన్‌వాడీ సెంటర్లలో పోషణ్ పక్వాడా కార్యక్రమాలను నిర్వహించి బాలామృతంతో పాటు పౌష్టికాహారాన్ని అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, జిల్లా మైనార్టీ అధికారిణి ప్రేమలత, ఐసీడీఎస్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్ కుటుంబానికి నగదు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ ఆర్థిక సాయం

ఏటూరునాగారం, మార్చి 23 : ఐటీడీఏలో జీపు డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవలె మృతి చెందిన తాళ్లపల్లి శ్రీనివాస్ కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు తరపున రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవడంలో భాగంగా లక్ష్మీనర్సింహారావు ప్రకటించిన సాయాన్ని నాయకులు తాడూరి రఘు, బాస పుల్లయ్య, ఖలీల్, గండపల్లి నర్సయ్య, రమేశ్, భాస్కర్, ఎల్లయ్య తదితరులు ఇచ్చారు.

దేవునిగుట్ట జాతరకు వేళాయె..

■ నేటి నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు
■ పూర్తయిన ఏర్పాట్లు

ములుగురూరల్, మార్చి23 : ములుగు మండలం కొత్తూరు గ్రామంలో దేవునిగుట్ట జాతర ప్రారంభంకానుంది. మొదటి రోజు ఆదివారం ఆలయ శుద్ధి, మధ్యాహ్నం లక్ష్మీనరసింహస్వామి కల్యాణం, తీర్థ ప్రసాదాల వితరణ, 25న ఉదయం 9గంటలకు హోమం, 11:30కు మహా పూర్ణాహుతి, 26న గుట్ట వద్ద ఎడ్ల బండ్లు తిరుగుట కార్యక్రమాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. కాగా, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పూర్తి చేశారు.

దేవునిగుట్టపై ఉన్న పురాతన ఆలయం

లక్ష్మీనర్సింహస్వామి విగ్రహం

14 ఏండ్లుగా జాతర

ఆరో శతాబ్దం నాటి ఆలయంలో విగ్రహం లేకపోవడంతో కొత్తూరు గ్రామస్తులు లక్ష్మీనర్సింహస్వామి గుడిగా భావిస్తూ 60 ఏండ్ల నుంచి పూజలు చేస్తున్నారు. 2012లో కీకారణ్యంలో ఉన్న ఆలయంలో గ్రామస్తులు తాత్కాళిక లక్ష్మీనర్సింహస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం కామునిపున్నం ముందు 14 ఏండ్లుగా గ్రామస్తులు నాలుగు రోజుల పాటు లక్ష్మీనర్సింహస్వామి జాతరను నిర్వహిస్తున్నారు. ప్రతి వర్షాకాల ప్రారంభంలో (జూన్‌లో) పాలు, బియ్యం, బెల్లం తీసుకెళ్లి గుట్టపై వరదపాశం వండి అక్కడ ఉన్న నల్లరాతి బండపై పోసి నాలుకతో నాకి పూజలు చేస్తుంటారు. ఇలా వరదపాశం నాకడం వల్ల లక్ష్మీనర్సింహస్వామి కరుణించడంతో వర్షాలు బాగా కురిసి పంటలు బాగాపండి గ్రామస్తులకు ఎలాంటి కష్టాలు రావని నమ్ముతుంటారు. జాతరకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు హాజరై స్వామివారికి పూజలు చేస్తారు.

పోలీస్, మీడియా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

■ హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్న ఎస్పీ

మీడియా క్రికెట్ జట్లతో ఎస్పీ, అదనపు ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీ

ములుగు రూరల్, మార్చి 23 : ములుగు జిల్లా కేంద్రంలోని జాకారం పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో శనివారం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, జిల్లా పోలీస్ శాఖ జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆకట్టుకుంది. ముందుగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రెండు జట్లుగా తలపడగా ఎలక్ట్రానిక్ మీడియా విజయం సాధించింది. అనంతరం రెండు జట్ల ఆటగాళ్లు మీడియా జట్టుగా ఏర్పడి జిల్లా పోలీస్ జట్టుతో తలపడ్డారు. ఈ పోటీలో ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న పోలీస్ జట్టు ఓపెనర్లుగా ఎస్పీ శబరీశ్, డీఎస్పీ రవీందర్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. 12 ఓవర్లలో 98 పరుగులకు రెండు వికెట్లు కోల్పోగా ఎస్పీ 55 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. అనంతరం బ్యాటింగ్ చేసిన మీడియా టీమ్ 86 పరుగులకు ఆలౌట్ కాగా, 12 పరుగులతో పోలీస్ టీమ్ విజయం సాధించింది. అదనపు ఎస్పీ సదానందం, ఏటూరునాగారం ఏఎస్పీ గీతే మహేశ్ బాబా సాహెబ్, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణానికి వేంకటేశ్వర ఆలయం ముస్తాబు

వెంకటాపురం (నూగూరు), మార్చి 23 : మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం కల్యాణ మహోత్సవానికి ముస్తాబైంది. ఈనెల 25న జరిగే వేడుకలను తిలకించేందుకు వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల, దుమ్ముగూడెం, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారు. ఈ సందర్భంగా భక్తుల కోసం ఆలయ కమిటీ, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

వెంకటాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం

మాట్లాడుతున్న శంకర్ నాయక్

భూదాన్ భూములను పేదలకు పంచాలి

ములుగు రూరల్, మార్చి 23 : భూదాన్ భూములను పేదలకు పంపిణీ చేయాలని సర్వోదయ మండలి రాష్ట్ర అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. శనివారం ములుగులో జిల్లా కమిటీని ఎన్నుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 1,79,000 ఎకరాల భూదాన్ భూములున్నాయన్నారు. ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకొని అర్హులైన రైతులు, నిర్వాసితులకు అందజేయాలని కోరారు. కాగా, జిల్లా అధ్యక్షుడిగా వెంకట్రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా మధుకర్‌రెడ్డి, ప్రతినిధిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అంకూస్, చెన్న కిషోర్, సభ్యులుగా శ్రీనివాస్, రమేశ్, దేవేందర్, శంకర్, శ్యామల్‌నాయక్‌ను ఎన్నుకున్నారు.

నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎక్సైజ్ అధికారులు

మద్యం స్వాధీనం

ఏటూరునాగారం, మార్చి 23 : మండలంలోని మల్యాల గ్రామానికి కారులో తరలిస్తున్న మద్యాన్ని ఎక్సైజ్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో కారులో రూ. 68,700 విలువైన మద్యం లభించింది. ఈ మేరకు మంథనికి చెందిన డ్రైవర్ కొండా మహేందర్, మల్యాలకు చెందిన ముక్కెర రవళిపై కేసు నమోదు చేసి కారును అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం, గుడుంబా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ సందీప్, కానిస్టేబుల్స్ తిరుపతి, నవీన్, నాగరాజు, వీరన్న, శ్రీనివాస్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లిలో కమ్యూనిటీ కాంటాక్ట్

వాజేడు, మార్చి 23 : మండలంలోని మొరుమురు జీపీ పరిధి బిజినేపల్లిలో శనివారం వాజేడు ఎస్సై చవాళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ అపరిచితుల సమాచారం అందించాలని సూచించారు. గంజాయి, గుడుంబా సరఫరా చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

ఏటూరునాగారం, మార్చి 23 : మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్టు కోసం ఏప్రిల్ 12 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, ఏప్రిల్ 28న ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన గిరిజన విద్యార్థులు వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

యువకుడి ఆత్మహత్య

ఏటూరునాగారం, మార్చి 23 : కుదుర్చుకున్న వివాహం ఆగిపోతుందేమోనన్న ఆందోళనతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో రొయ్యూరులో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మోతె బాబు కుమారుడు మహేశ్‌కు తాడ్వాయి మండలం భూషబోయిన రాజు కుమార్తెతో వివాహం కుదుర్చుకొని నిశ్చితార్థానికి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రాజు తన వద్ద ప్రస్తుతం డబ్బులు లేవని, ఏడాది తర్వాత వివాహం చేస్తానని చెప్పారు. దీంతో మనోవేదనకు గురైన మహేశ్ శుక్రవారం సాయంత్ర గ్రామ శివారులోని తన మిరపతోటకు వెళ్లి పురుగుల మందు తాగాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు అక్కడికి వెళ్లి చూడగా మృతిచెంది ఉన్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమ కలప పట్టివేత

పలిమెల, మార్చి 23 : మండలంలోని సర్వాయిపేట గోదావరి పరీవాహక ప్రాంతంలో టేకు కలప పట్టుకున్నట్లు రేంజ్ అధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శనివారం తమ సిబ్బందితో కలిసి సర్వాయిపేట బీట్ పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఐదు టేకు దుంగలు కనిపించగా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సూమారు రూ. 70 వేలు ఉంటుందని, దుంగలను మహదేవపూర్ టింబర్ డిపోకు తరలించినట్లు చెప్పారు. సెక్షన్ ఆఫీసర్లు కృష్ణ, రాజేందర్, బీట్ ఆఫీసర్లు నాగరాజు, సదానందం, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీని వినియోగించుకోవాలి

పలిమెల, మార్చి 23 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ సూచించారు. శనివారం మండలంలోని దమ్మూరులో జరుగుతున్న కుంట పునరుద్ధరణ పనులను ఆయన పరిశీలించారు. ఎంపీడీవో వెంట ఏపీవో సునీత, ఈసీ, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

టేకుమట్ల, మార్చి 23 : రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్సై ప్రసాద్ అన్నారు. మండలంలోని రామకృష్ణాపూర్(వీ), వెలిశాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన శనివారం సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అంకుషాపూర్‌కు చెందిన రౌడీషీటర్ అశోక్‌ను తహసీల్దార్ విజయలక్ష్మి ఎదుట బైండోవర్ చేశారు.

హనుమాన్ ఆలయ హుండీ లెక్కింపు

కృష్ణకాలనీ, మార్చి 23 : జిల్లా కేంద్రంలోని గణేశ్ చౌక్‌లోని భక్తాంజనేయ స్వామి ఆలయ హుండీని ఆలయ పాలక కమిటీ, సిబ్బంది ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. రూ. 84,740 వేల ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గడ్డం కుమార్‌రెడ్డి, దేవాదాయ శాఖ పరిశీలకుడు అనిల్‌కుమార్, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సమ్మయ్య, బాలాజీ కుమార్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా టెన్త్ పరీక్షలు

భూపాలపల్లి రూరల్, మార్చి 23: భూపాలపల్లి జిల్లాలో శనివారం పదో తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఈవో ఎన్ రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గణితం పరీక్షకు 3,547 మంది విద్యార్థులకు 3,536 మంది హాజరుకాగా 11 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మండల రవీందర్‌రెడ్డి, 7 సెంటర్లను రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయన్నారు. సమగ్ర శిక్షణ జాయింట్ డైరెక్టర్ పీ రాజీవ్ ములుగుపల్లి, రేగొండ, టేకుమట్ల, చిట్యాల మండలాల్లోని ఐదు పరీక్ష కేంద్రాలను సందర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

SERVICES

★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777.
NT-311873

WANTED

jobs Apply Now!

★Wanted Pharmacist, Personal Assistant, Nursing staff for a reputed Hospital Walk in Interview 25-03-2024, Cont: 7337313271, 9949499959.
NTW-00

★HNK లగ్జరీ ఎంటర్ ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolor & ఫర్నిచర్ షాపులో పని చేయడానికి సెల్స్ గర్ల్స్, సెల్స్ బాయ్స్, సూపర్ వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర:9347881523.
NTW-321500

★BS ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీలో పనిచేయుటకు చురుకైన రిసెప్షనిస్ట్, బిజినెస్ డెవలపర్స్, అసిస్టెంట్ మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ (స్త్రీలు/పురుషులు) అర్జెంటుగా కావలెను. VRS వారికి కూడా ప్రాధాన్యత ఇవ్వబడును. Cell: 7799777394
NTW-321499

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

శ్రీ లక్ష్మి గణపతి రియల్ ఎస్టేట్స్

★రామన్నపేటలో 204 G+2, 95 Lakhs, 204 కమర్షియల్ 1.65 Co., 181 ఓపెన్ ప్లాట్ 60 Lakhs, 25 గజాల కమర్షియల్ 16 Lakhs, ఓపెన్ 4 ప్లాట్స్, 20 గజాలు, 153 గజాలు, 1.50 Co.,. Cell: 9912244025, 9292104080.
NTW-323176

HMDA & RERA PLOTS

★3-5 సంవత్సరాలలో Future City బీబీనగర్‌లో 200 ఎ|| AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA ప్లాట్లు 60% లోన్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కలవు: 8109994456.
NT-320386

HOUSE FOR SALE

★కాజీపేట, సిద్దార్థ నగర్, స్ట్రీట్ నెం.5లో గల H.No. 1-1-909, (181 Sq. Yards. ఇల్లుతో కలిపి) అమ్మబడును. సెల్: 8106019882, 8096677123.
NTW-323177

CHANGE OF NAME

★I, K.LAKSHMI (Old Name), W/o. GOLI NAVEEN REDDY, R/o. H.No. 55-2-466, Sathya Sai Colony, Rd No.7, Opp. KU Police Station, Bheemaram, Dist. Hanamkonda, T.S.- 506015, India. have Changed My Name to GOLI LAXMI (New Name) and solemnly declare.
NTW-5695

★I, MOHAMMED SAIFUZZAMAM, R/o. 19-10-345/1/1, Rekula Gadda, Shambunipet, Rangashaipet, Warangal, TS. Changed My Name as MOHAMMED SAIFUZZAMA, S/o. Mohammed Haji Aslam.
NT-328444

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

శని పూజల్లో పాల్గొన్న భక్తులు

కాళేశ్వరంలో శని త్రయోదశి పూజలు

కాళేశ్వరం, మార్చి 23 : కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి ఆలయంలో శని త్రయోదశి పూజలు శనివారం జరిగాయి. భక్తులు తరలివచ్చి గోదావరిలో పుణ్య స్నానాలు చేసి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. వివిధ పూజల ద్వారా రూ.3 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

పదహారో పండుగ

దేవస్థానంలో పదహారో పండుగ సందర్భంగా శనివారం శుభానంద ముక్తీశ్వర కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.అర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి స్వామివారు, అమ్మవారికి పల్లకీపై వైభవంగా కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), మార్చి 23 : మండలంలోని పాత్రాపురం సమీపంలోని బ్రిడ్జి వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. చర్ల వైపు నుంచి వస్తున్న కారు, వెంకటాపురం మండలం నుంచి పాత్రాపురం వైపునకు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో దానిపై ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం పూసూరుకు చెందిన కట్టం నారాయణ, గట్టుపల్లి నాగు లు, గట్టుపల్లి అర్జున్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే వారిని 108 వాహనంలో వెంకటాపురం వైద్యశాలకు తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రజల జీవితాలతో 'సహారా' ఆటలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 23 : సహారా సంస్థ పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలతో ఆటలాడిందని, కొత్త స్కీంలు పెట్టి స్కాంలు చేసిందని సహారా బాధితుల అఖిల పక్ష సంఘం సభ్యురాలు పూజిత ఆరోపించారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో సహారా బాధితులు మాట్లాడారు. ప్రజల డబ్బును బడా బాబులకు బహుమతులుగా పంచి పెట్టిందన్నారు. 2022 మార్చి 3న సంస్థ లైసెన్స్ రద్దు చేసినా ఇంకా దొంగ వ్యాపారం చేస్తున్నారని, వరంగల్ వ్యాప్తంగా 2 లక్షలకు పైగా బాధితులు ఉన్నారని చెప్పారు. కాశీబుగ్గ, నక్కలగుట్ట, స్టేషన్‌ఘన్‌పూర్, మహబూబాబాద్, నర్సంపేట, కురవి, ఖమ్మం, భూపాలపల్లి, కాటారం, ధర్మసాగర్, చెల్పూర్, ఆత్మకూరు, మొగుళ్లపల్లి, జమ్మికుంట ఇలా మొత్తం వరంగల్ రీజినల్ ఆఫీస్ పరిధిలో 33 కార్యాలయాలు నడుస్తున్నాయని, వీటిని వెంటనే సీజ్ చేసి, ప్రజలకు తిరిగి డబ్బులను చెల్లించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సహారా బాధితులు రవీందర్, రాహుల్, పద్మజ, లలిత, రమాదేవి, చందు, బంక సరళ పాల్గొన్నారు.

మల్లూరులో భక్తుల పూజలు

మంగపేట, మార్చి 23 : మండలంలోని మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉదయం స్వామివారికి తిలతైలాభిషేకం చేసి, పట్టు వస్త్రాలు, పూలదండలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు ముందుగా చింతామణి జలపాతాన్ని సందర్శించిన అనంతరం స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమాల్లో దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కవిత అరెస్టు కక్షసాధింపే..

■ సీపీఎం జిల్లా కార్యదర్శి సాయిలు

సమావేశంలో మాట్లాడుతున్న బందు సాయిలు

కృష్ణకాలనీ, మార్చి 23 : కక్షసాధింపులో భాగంగానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను బీజేపీ ప్రభుత్వం అరెస్ట్ చేయించిందని సీపీఎం భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే బీజేపీ నాయకులతో మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలనను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కవిత, సీఎం కేజ్రీవాల్ అరెస్ట్‌లను ఖండించాలన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలోని మేధావులు, ఉద్యమకారులను అణచివేస్తున్నారన్నారు. నాటి బ్రిటీష్ నల్ల చట్టాలను తీసుకొచ్చి దేశ ప్రజల ఉసురుపోసుకుంటున్నారన్నారు. ఈడీ, ఐటీ, సీబీఐలను తమ జేబు సంస్థలా ఉపయోగించుకుంటూ, గవర్నర్ వ్యవస్థతో ప్రతిపక్షాలను లొంగదీసుకుంటున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత, సీఎం కేజ్రీవాల్ అరెస్ట్‌లు అందులో భాగమేనన్నారు. కవితను పార్లమెంట్ ఎన్నికల ముందు ఎందుకు అరెస్ట్ చేశాడో దేశ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా ఏకమై బీజేపీకి డిపాజిట్ రాకుండా ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, రమేశ్ పాల్గొన్నారు.

అధికారుల ఆదేశాలు బేఖాతర్

వాజేడు, మార్చి 23 : భీమారం, భువనపల్లి గ్రామస్తులకు ఇసుక క్వారీలో ఉపాధి కల్పించాలని రేజింగ్ కాంట్రాక్టర్‌కు అధికారులు సూచించినా పట్టించుకోవడంలేదు. మండలంలోని ధర్మవరం, అయ్యవారిపేట-2 ఇసుక ర్యాంపుల్లో లారీలపై పట్టాలు వేసే పని కల్పించాలని కోరుతూ గురువారం మండలానికి వచ్చిన కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఆయా గ్రామస్తులు వినతి పత్రం ఇచ్చారు. డీసీవో ద్వారా కాంట్రాక్టర్ వివరాలు తెలుసుకొని ఇసుక ర్యాంపుల అగ్రిమెంట్ కాపీలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇక్కడి గిరిజనులు భద్రాచలం ఐటీడీఏ పీవోను సైతం కలిసి వినతిపత్రం ఇచ్చారు. పని కల్పించేలా చూస్తామని కలెక్టర్, పీవోలు హామీ ఇచ్చారు. కాగా, శనివారం గ్రామస్తులు క్వారీ వద్దకు వెళ్లగా అక్కడ పనిచేసే వారు అడ్డుకున్నారు. దీంతో గ్రామస్తులు ధర్నాకు దిగారు. తమ గ్రామంలో ఇసుక నిర్వహణకు తీర్మాణాలు చేసి ఇప్పుడు పనులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మరోసారి కలెక్టర్, పీవోను కలువనున్నట్లు వారు తెలిపారు. ఇసుక లారీలను అడ్డుకున్న విషయం తెలుసుకున్న ఎస్సై జీ రమేశ్ అక్కడికి చేరుకొని విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని నచ్చజెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

పని కల్పించాలని ఇసుక లారీలను అడ్డుకుంటున్న గ్రామస్తులు

మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు

పలిమెల, మార్చి 23 : మావోయిస్టులకు సహకరిస్తే చర్యలు తీసుకుంటామని కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని సర్వాయిపేట, దమ్మూరు, బూర్గుగూడెం, నీలంపల్లి, ముకునూరు గోదావరి తీర ప్రాంతాల్లోని పెర్రీ పాయింట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. అపరిచితులు కనిపిస్తే పోలీసులకు సమాచారమందించాలన్నారు. అనంతరం పలిమెల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. డీఎస్పీ వెంట మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావు, పలిమెల ఎస్సై తమాషారెడ్డి, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిట్యాల/టేకుమట్ల, మార్చి 23 : ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను శనివారం పట్టుకుని కేసు నమోదు చేసినట్లు చిట్యాల, టేకుమట్